నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16

FRIDAY, OCTOBER 20, 2023



**సంబురాలకు వేళాయె** | బీఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డికి బీఫాం రావడంతో మల్కాజిగిరి చౌరస్తాలో పటాకులు కాలుస్తున్న గులాబీ శ్రేణులు



**గుర్తుల గుర్తుంచుకో రామక్కా..** అడ్డగుట్టలో కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలకు సూచిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



**హ్యాట్రిక్ పక్కా.. :** సనత్‌నగర్ నియోజకవర్గంలో గడపగడపకు పాదయాత్ర చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

# కారు జోరు




## ఎన్నికల సమరంలో టాప్‌గేర్‌లో గులాబీ దళం

## విపక్షాల బేజారు

తొలి జాబితాతోనే కాంగ్రెస్ కకావికలం

బీజేపీలో కొనసాగుతున్న ఎదురుచూపులు

ఎన్నికల పోరులో వెనకబడిన విపక్షాలు

**ఎన్నికల సమరంలో** వార్ వన్ సైడ్ అన్నట్లుగా 'కారు' టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. ప్రధాన ప్రతిపక్షాలు మాత్రం కారుకు ఎదురు నిలువలేక బేజారవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో తొలి జాబితా ప్రకంపనలు సృష్టిస్తుంటే, కమలం పార్టీలో తొలి జాబితా కోసం కండ్లు కాయలు కాసేలా ఆశావహులు ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అందరి కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి, బీఫామ్‌లు కూడా అందించారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు తొలి దశ ప్రచారాన్ని కూడా ముగించారు. దీంతో విజయోత్సాహంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తున్నది. రెండో విడత ప్రచారాన్ని పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ గడప గడపకు తీసుకెళ్తుంటే... ప్రతిపక్ష పార్టీలు మాత్రం పత్తా లేకుండా పోతున్నాయి. బీజేపీ, కాంగ్రెస్‌లో నెలకొన్న నిస్తేజ పరిస్థితులతో క్యాడర్ అమోమయంలోకి వెళ్లిపోగా.. మరికొందరు గులాబీ కండువా కప్పుకుంటున్నారు.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ )**



## ఆకలి తీర్చే అన్నపూర్ణ

నిరుపేదలకు బియ్యం గోస తీరినట్లే

సన్నబియ్యం హామీతో లక్షలాది కుటుంబాల్లో ఆనందం

హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో 11.63 లక్షల రేషన్ కార్డులు

నెలకు 25వేల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ

సెంటర్ స్ప్రెడ్‌లో..

### సన్నబియ్యంతో పేదలకు మేలు



రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇస్తే పేదలకు మేలు జరుగుతుంది. ఎంతో మంది దొడ్డ బియ్యం ఇష్టం లేకున్నా తింటున్నారు. కొంత మంది దొడ్డ బియ్యం తినలేక అమ్ముకుంటున్నారు. ఐదుగురు ఉన్న ఒక్కో కుటుంబం సన్న బియ్యం కోసం నెలకు ఎంత లేదన్నా రూ.1000 నుంచి రూ.1500 వరకు ఖర్చు చేస్తున్నది. సన్నబియ్యం ఇస్తే కొంత ఆర్థిక భారం తగ్గుతుంది. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకుంటారు.

**- మాలె స్వామి, ప్రైవేట్ ఉద్యోగి, మేడ్చల్**

## ఒడిశా టు ఓల్డ్‌సిటీ గంజాయి స్మగ్లింగ్

ముగ్గురి అరెస్టు

రూ.1.1 కోట్ల గంజాయి స్వాధీనం

IV



## అనుమానిత లావాదేవీలపై సమాచారమివ్వండి

బ్యాంకర్లకు ఎన్నికల అధికారి రొనాల్డ్‌రాస్ ఆదేశాలు

నగదుకు సంబంధించి రశీదులు తప్పనిసరి

3



**బతుకమ్మ భరోసా :** డీజీపీ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా పోలీసు అధికారులు

12